దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెవెన్యూలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ (గ్రూపు-4), దేవదాయశాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (గ్రేడ్-3) పోస్టుల దరఖాస్తులకు గడువు తేదీని పొడిగించినట్లు ఎపిపిఎస్‌సి కార్యదర్శి పిఎస్ఆర్ ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదల చేసిన ఈ రెండు శాఖల్లోని పోస్టులకు ఈ నెల 19వ తేదీతో గడువు ముగియనుందన్నారు. అయితే నిరుద్యోగ యువత నుంచి వచ్చిన వినతుల మేరకు గడువును ఈ నెల 29 వరకు పొడిగించినట్లు తెలిపారు. రెండు పోస్టులకూ దరఖాస్తు చేయనున్న అభ్యర్థులు 28వ తేదీ అర్ధరాత్రిలోగా ఫీజును చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

Union Bank of India (A Govt. of India Undertaking)
1930- వెల్దుర్తి బ్రాంచ్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్దుర్తి -జిటిఆర్ గద్దమెడి బజార్, హెచ్ నెం. 2-86, గుంటూరు - 522613., ఫోన్ - 08683-247030

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

ఏదైతే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఇంతకముపు ఆంధ్రాబ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు శ్రీ ఎం/యస్ వెంకట శివ ఆంజనేయ ట్రేడర్స్ ప్రొప్రైటర్ - జిడ్డు వెంకటేశ్వర్లు నోటీసు లో పేర్కొన్న మొత్తం రూ 960873.08 (తొమ్మిది లక్షల అరవై వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయలు ఎనిమిది పైసలు మాత్రమే) మరియు నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా ఈ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతూ 06-09-2021 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీతలు మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారాలతో క్రింద వివరించిన స్థిరాస్తులను దిగువసంతకందారుడు 12-01-2022 న స్వాధీనపరుచుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు లావాదేవీలు జరుపదలచిన వారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ 960873.08 (తొమ్మిది లక్షల అరవై వేల ఎనిమిది వందల డెబ్బై మూడు రూపాయలు ఎనిమిది పైసలు మాత్రమే) దానిపై 12-01-2022 నుంచి ఉన్న వడ్డీ తదుపరి వడ్డీతోపాటు చెల్లించిన పిమ్మటనే లావాదేవీలు జరుపవచ్చును.

రుణగ్రహీతలు జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్ విడిపించుకొనుటకు వీలైనంత సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ఆహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ

ఎ) 102.72 చదరపు యార్డులు నివాస ఖాళీ సైట్ డాక్యుమెంట్ నెం 1052/ఎ, 1052/బి1, డోర్ నెం 12-3-329 ఎలెంట్, కృష్ణ బాలాజీ కాలనీ , శ్రీశైలం రోడ్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తూర్పు సరిహద్దు: జె.వెంకటేశ్వర్లు యొక్క సైట్ పశ్చిమం: భవనాసి ప్రసాద్ ఆస్తి ఉత్తరం: సైట్ జిడ్డు శ్రీను మరియు ఇతరుల ఆస్తి దక్షిణం: రహదారి.

బి) ఖాళీగా ఉన్న సైట్ డాక్యుమెంట్ నెం 313, డోర్ నెం 15.02.1 వార్డు దగ్గర 15 పరిధి 170 చదరపు యార్డులు మాచర్ల నుండి గుంటూరు రోడ్, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ మరియు సరిహద్దులుగా ఉంది ఉత్తరం సొంత ఆస్తి 48.06" పశ్చిమం: భువనగిరి అప్పారావు 48.06' ఉత్తరం: జంగిలి సైదులు 20.7.5" దక్షిణం: రహదారి 20.7.5".

తేది: 12.01.2022
ప్రదేశం: గుంటూరు
సం/- ఎజిఎం/చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India (A Govt. of India Undertaking)
1930- వెల్దుర్తి బ్రాంచ్
యూనియన్ బ్యాంక్ ఆప్ ఇండియా వెల్దుర్తి -జిటిఆర్ గద్దమెడి బజార్, హెచ్ నెం. 2-86, గుంటూరు - 522613., ఫోన్ - 08683-247030

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

ఏదైతే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఇంతకముపు ఆంధ్రాబ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు శ్రీ ఎం/యస్ శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ - గుమ్మ నాగేశ్వరరావు ను నోటీసు లో పేర్కొన్న మొత్తం రూ 19,99,961.14 (పందొమ్మిది లక్షల తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) మరియు నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా ఈ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతూ 06-09-2021 న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీతలు మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారాలతో క్రింద వివరించిన స్థిరాస్తులను దిగువసంతకందారుడు 12-01-2022 న స్వాధీనపరుచుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు లావాదేవీలు జరుపదలచిన వారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు నోటీసులో పేర్కొన్న మొత్తం"రూ 19,99,961.14 (పందొమ్మిది లక్షల తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయల పద్నాలుగు పైసలు మాత్రమే) దానిపై 12-01-2022 నుంచి ఉన్న వడ్డీ తదుపరి వడ్డీతోపాటు చెల్లించిన పిమ్మటనే లావాదేవీలు జరుపవచ్చును.

రుణగ్రహీతలు జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్ విడిపించుకొనుటకు వీలైనంత సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు ఆహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ

ఎ) మీలో నెం. 1కి చెందిన ఖాళీ ప్లాట్, ప్లాట్ నెం. 1029/3/ఎ,4052/ఎ, డోర్ నెం.12-3-352కి సమీపంలో ఉంది- కృష్ణ బలిజ కాలనీ, శ్రీశైలం రోడ్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ మరియు తూర్పు సరిహద్దు: గుండ్ల ఆంజనేయులు సైట్ పశ్చిమం: గుమ్మ పుల్లయ్య సైట్ ఉత్తరం: ఆంటోనమ్మ విక్రయించిన సైట్ దక్షిణం: సిమెంట్ బజార్.

బి) 852 డోర్ నెం 424 రాయవరం గ్రామం వద్ద ఉన్న మీ నంబర్ 1కి చెందిన ఖాళీ ప్లాట్, మాచర్ల నుండి గుంటూరు రోడ్డు, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ మరియు సరిహద్దు తూర్పు ద్వారా: ప్లాట్ నెం 865 ఓపెన్ ప్లాట్ సైట్ పశ్చిమం: 33 అడుగుల వెడల్పు రోడ్డు ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడు దక్షిణం: ప్లాట్ 853 ఓపెన్ ప్లాట్.

తేది: 12.01.2022
ప్రదేశం: గుంటూరు
సం/- ఎజిఎం/చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తిరుపతిలో టిటిడి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఉద్యోగులు

కృష్ణా జిల్లా గంపలగూడెంలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

రివర్స్ పిఆర్‌సి మాకొద్దు

- రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆందోళనలు
- పిఆర్‌సి జిఒ ప్రతులు దహనం

3ప్రజాశక్తి-యంత్రాంగం

పిఆర్‌సి ఫిట్మెంట్ తగ్గిస్తూ, హెచ్ఆర్ఎలో కోత విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జిఒలపై ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు భగ్గుమన్నారు. పిఆర్‌సిపై ప్రభుత్వం ఇచ్చిన జిఒలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో మంగళవారం జిఒ ప్రతులను దహనం చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రివర్స్ పిఆర్‌సి మాకొద్దు అంటూ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఉద్యోగుల హక్కులకు వ్యతిరేకంగా ఇచ్చిన జిఒలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

విశాఖ జిల్లా అనకాపల్లి, పరవాడ, అనంతగిరి, చినగదిలి, పాడేరులో పిఆర్‌సి జిఒ కాపీలను దహనం చేశారు. పరవాడలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లను మోసగించిందన్నారు. ఐఆర్ కంటే పిఆర్‌సి ఫిట్మెంట్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో పలుచోట్ల జిఒ కాపీలను దహనం చేశారు. పార్వతీపురంలో సుందరయ్య భవనం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్సు వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డివేణు పాల్గొని మద్దతు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని వీరఘట్టం, టెక్కలి, సంతబొమ్మాళి, ఇచ్చాపురం తదితర మండలాల్లో పిఆర్‌సి జిఒ ప్రతులను దహనం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల, కొయ్యలగూడెంలో ఉపాధ్యాయ, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పలు మండలాల్లో ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. కడియంలో మోకాళ్లపై నిల్చొని ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. ఆలమూరు, శంఖవరం, రాజమహేంద్రవరం, పెద్దాపురం, కరప,

విజయనగరం జిల్లా గుర్ల మండల కేంద్రంలో ఫ్యాప్టో ఆధ్వర్యాన పిఆర్‌సి జిఒ కాపీలను దహనం చేస్తున్న ఉపాధ్యాయులు

అయినవిల్లి మండలాల్లో పిఆర్‌సి జిఒ ప్రతులను దహనం చేశారు. ప్రకాశం జిల్లా కొండపి, పంగులూరు, మద్దిపాడు, నాగులుప్పలపాడులో ర్యాలీ నిర్వహించారు. పిఆర్‌సి ప్రతులను దహనం చేశారు. గుడ్లూరులో ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నెల్లూరు జిల్లా గూడూరు, వెంకటాచలం, సీతారామపురం, ఆత్మకూరు, బుచ్చి, కావలి, పొదలకూరు, బిట్రగుంట, కోవూరు తదితర మండలాల్లో ర్యాలీ నిర్వహించి, జిఒ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బాబురెడ్డి, నవకోటేశ్వరరావు పాల్గొన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం, గంపలగూడెం, కృత్తివెన్ను, ఇబ్రహీంపట్నంలో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అవనిగడ, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఆగిరిపల్లిలో పిఆర్‌సి జిఒ ప్రతులను దహనం చేశారు. కంచికచర్ల, వీరులపాడులో ఉద్యోగులు 65వ నెంబరు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. గుంటూరు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులు పిఆర్‌సి జిఒ ప్రతులను దహనం చేశారు. పొన్నూరు, అచ్చంపే, బాపట్లలో మానవహారంగా ఏర్పడ్డారు. చిత్తూరు జిల్లా రేణిగుంటలో జిఒ ప్రతులను దహనం చేశారు. తిరుపతి, బిఎన్ కండ్రిగ, మదనపల్లిలలో భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. గుడిపల్లిలో ఎస్‌టియు ఆధ్వర్యంలో, తిరుపతిలో టిటిడి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పిఆర్‌సికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జిఒ కాపీలను దహనం చేశారు. కలెక్టరేట్ వద్ద నిరసనలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్ మాట్లాడారు. అనంతపురం జిల్లా ఉరవకొండ, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో పిఆర్‌సి జిఒ కాపీలను దహనం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆమోదయోగ్యమైన పిఆర్‌సిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కడప జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. పిఆర్‌సి జిఒ కాపీలను దహనం చేశారు.

నేడు చలో కలెక్టరేట్

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం 'చలో కలెక్టరేట్' నిర్వహించనున్నట్లు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి సుబ్బారావు, కె ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆప్కాస్ సిబ్బందికి వేతనాలను పెంచుతూ విడుదల చేసిన జిఓ 7ను సవరించాలని, జిఓ 1615ను అమలు చేయాలని వారు పేర్కొన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి పిఆర్‌సిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చేపట్టనున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి తన హామీని నిలుపుకోవాలన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
కాంట్రాక్టు ప్రాతిపదికపైన ఫార్మాసిస్టులు నియామకము కొరకు వాక్-ఇన్-ఇంటర్వ్యూ

ఉద్యోగ ప్రకటన నెం. 01/2022/Med/WAT/Para Med/Cont.Pharmacist, తేదీ. 17.01.2022

కాంట్రాక్టు పద్ధతిపైన 02 ఫార్మాసిస్ట్ పోస్టులు (01 SC + 01 ST) నియామకము కొరకు భారతీయ పౌరులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. SC & ST అభ్యర్థులు మాత్రమే నిర్ణీత దరఖాస్తు నమూనా నందు దరఖాస్తు ఫారం (భర్తీ చేసినది) తోపాటు సంబంధిత సర్టిఫికెట్లు/యోగ్యతలు ఒరిజినల్స్ మరియు ప్రతీది ధృవీకరణ కాపీలతో బోర్డు సమక్షమునకు **వాక్-ఇన్-ఇంటర్వ్యూ** కొరకు హాజరు కావలెను.

"వాక్-ఇన్-ఇంటర్వ్యూ" ప్రదేశం	వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేదీ & సమయం
సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ వారి కార్యాలయం, D.R.M ఆఫీసు కాంప్లెక్స్, దొండపర్తి జంక్షన్, విశాఖపట్నం. పిన్-530004	27.01.2022 (గురువారం) 1200 గంటల నుండి

గమనిక: దరఖాస్తు రిజిస్ట్రేషన్ 1000 గంటలు నుండి 1200 గంటల వరకు (27.01.2022న). ముగింపు సమయం అనగా 1200 గంటలు దాటిన తర్వాత దరఖాస్తులు రిజిస్ట్రేషన్ అనుమతించరు. ఇంటర్వ్యూ రోజు ఒకరోజు కంటే ఎక్కువ ఉండవచ్చును మరియు ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు TA/DA/ వసతి ఏర్పాటు చేయబడవు.

సూచన: దరఖాస్తు నమూనా, ఖాళీలు & అర్హత, విద్యా, ప్రొఫెషనల్ టెక్నికల్ అర్హతలు, వయసు, వేతనము మరియు ఇతర నియమ, నిబంధనలు కొరకు దయచేసి వెబ్‌సైట్ చూడండి: http://www.eastcoastrail.indianrailways.gov.in ➲ About us ➲ Division ➲ Waltair Division ➲ Walk-in-Interview / Recruitment

PR-733/M/21-22
డివిజనల్ రైల్వే మేనేజర్ (పర్సనల్) వాల్తేరు

ఫారం ఎ
బహిరంగ ప్రకటన

(రెగ్యులేషన్ 6 ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016

లక్ష్మీ సాయి స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్
యొక్క రుణదాతల యొక్క జాగ్రత్త కొరకు

సంబంధిత వివరాలు

1	కార్పోరేట్ రుణగ్రస్తుని పేరు	లక్ష్మీ సాయి స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్
2	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క విలీనం తేదీ	20-08-2009
3	అధికారం కార్పోరేట్ రుణగ్రస్తుడు క్రింద విలీనం/నమోదు చేయబడింది	రిజిస్టర్ ఆఫ్ కంపెనీలు - విజయవాడ
4	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నం.	CIN: U27310AP2009PTC064801
5	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా	డోర్ నెం 3-156 ఎ, పాత గరివిడి, శ్రీ రామ్ నగర్, గరివిడి మండలం, విజయనగరం, ఎపి-535101
6	కార్పోరేట్ రుణగ్రస్తునికి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	18.01.2022
7	దివాలా తీర్మానం ప్రక్రియ ముగిసివేసే అంచనా తేదీ	16.07.2022 (సిఐఆర్‌పి మొదలుపెట్టిన తేది నుండి 180 రోజుల వరకు అనగా 18.01.2022)
8	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా యొక్క పేరు మరియు నమోదు	చిల్లలె రాజేష్ IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
9	బోర్డ్‌తో నమోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	బి-421, వెస్టర్న్ ప్లాజా, ఒ.యు కాలనీ, హెచ్ యస్ దర్గా, హైదరాబాద్ 500008, తెలంగాణ chillalerajesh@yahoo.co.in
10	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	బి-421, వెస్టర్న్ ప్లాజా, ఒ.యు కాలనీ, హెచ్ యస్ దర్గా, హైదరాబాద్ 500008, తెలంగాణ laxme.cirp@gmail.com
11	దావాలు దాఖలు చేయుటకు చివరి తేదీ	01.02.2022
12	రుణదాతల క్లాసెస్, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాజ్ (బి) క్రింద	వర్తించవు
13	క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	వర్తించవు
14	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు లభ్యమయ్యేది:	వెబ్ లింక్: https://www.ibbi.gov.in/home/downloads

ఇందుమూలంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్ వారు నోటీసు ఇవ్వడమేమనగా **18.01.2022**న **లక్ష్మీ సాయి స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్** కు వ్యతిరేకంగా కార్పోరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ దాని యొక్క ఆర్డర్ నెం సిపి (ఐబి) నెం. 74/7/ఎఎంఆర్/2021 మొదలవ్వాలని ఆదేశించింది.

లక్ష్మీ సాయి స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ రుణదాతలను ఇక్కడ పిలువడమేమనగా ఐటం 10కి ఎదురుగా ఉంది చిరునామాగా పేర్కొన్న ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్‌కు **01.02.2022న లేదా ముందే** వారి దావాల రుజువులను దాఖలు చేయాలి.

ఆర్థిక రుణదాతలు కేవలం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా దావాల రుజువు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలందరూ వారి దావాలను స్వయంగా, పోస్ట్ లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువు దాఖలు చేయవచ్చు.

ఒక క్లాస్‌కి చెందిన ఆర్థిక రుణదాత, ఎంట్రీ నం.12 ఎదురుగా జాబితా చేయబడి, ఫారం CAలో క్లాస్ యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరించి ఎంట్రీ నం.13 ఎదురుగా శ్రీ ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క నిర్ణయాన్ని తెలుపవచ్చు.

చాప్టర్ III ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెసొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 (సిఐఆర్‌పి రెగ్యులేషన్స్)తో అనుగుణంగా దావాల రుజువు దాఖలు తయారుచేయబడుతుంది. దావాల రుజువులు సిఐఆర్‌పి రెగ్యులేషన్స్ దిగువ సూచించిన ఫారాల మార్గం ద్వారా దాఖలు చేయవచ్చు దావా యొక్క అసత్యపు లేదా తప్పుదారి పట్టించే రుజువులు దాఖలు చేస్తు జరిమానాలు విధించబడతాయి.

తేది: 19.01.2022
ప్రదేశం: హైదరాబాద్
సం/- రాజేష్ చిల్లలె
ఇంటరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-001/IP-P00699/2017-2018/11226
లక్ష్మీ సాయి స్టీల్స్ ప్రైవేట్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
డోర్ నం.43-9-141, శ్రీ గాయత్రి టవర్స్, 4వ అంతస్తు, శ్రీ కన్యామెయిన్ రోడ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016.

అనుబంధం-IV స్వాధీనత ప్రకటన [రూల్ 8(1)]

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందు రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు తేదీ నుండి సంబంధిత డిమాండ్ నోటీసులో దిగువ తెలిపిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ పిలువబడింది), నమోదిత కార్యాలయం: "త్రిశూల్", సమర్థేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశాలలో శాఖ కార్యాలయం: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నం.43-9-141, శ్రీ గాయత్రి టవర్స్, 4వ అంతస్తు, శ్రీ కన్యా మెయిన్ రోడ్, దొండపర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016 అధీకృత అధికారియైన దిగువ సంతకందారుడు దిగువ రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను పిలుస్తూ SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశారు:-

క్ర. సం.	దరఖాస్తుదారుడు/ సహ-దరఖాస్తుదారుడు/హామీదారుల పేరు/ఎసి. నం.	రుణం రూ.లలో	స్థిరాస్తి షెడ్యూల్
1	1) శ్రీ నంబూరి రామకృష్ణం రాజు, హెచ్.నెం.6-43, కోత ఇండ్ల కాలనీ, చిన తాడినాడ, తాడినాడ, కలిదిండి, కృష్ణాజిల్లా-521333. మరియు : శ్రీ నంబూరి రామకృష్ణం రాజు, ఫ్లాట్ బేరింగ్ నెం.406, 3వ అంతస్తులో, "మాన్విత మెడోస్", పెద అమిరం గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా- 534204. 2) శ్రీమతి నంబూరి దుర్గా భవాని, హెచ్.నెం.6-43, కోత ఇండ్ల కాలనీ, చిన తాడినాడ, తాడినాడ, కలిదిండి, కృష్ణా జిల్లా-521333. మరియు : శ్రీమతి నంబూరి దుర్గా భవాని, ఫ్లాట్ బేరింగ్ నెం. 406, 3వ అంతస్తులో, "మాన్విత మెడోస్", పెదా అమిరం గ్రామం, కాళ్ల మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534204 ఎ/సి నంబర్లు: 916030048071355 మరియు 916030048071342, డిమాండ్ నోటీసు తేదీ: 23.08.2021, స్వాధీనం: 13.01.2022,	01-07-2021 నాటికి రూ 63,80,063.90 (అరవై మూడు లక్షల ఎనభై వేల అరవై మూడు రూపాయల తొంబై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర నష్టాలు ఇతరమైనవి మరియు ఇతర ఖర్చులు.	షెడ్యూల్-ఎ: పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ల మండలం, పెద అమిరం గ్రామ పంచాయతీ, పెద అమిరం గ్రామం, ఆర్ యస్ నెం .222/2, ఫ్లాట్ నెం.2, 3, 4, 5, డోర్ నెం.5-108 దగ్గర, 51.68 చదరపు యార్డులు అవిభక్త మరియు పేర్కొనబడని భూమి 2130.05 చ.యార్డుల లు మరియు సరిహద్దు: తూర్పు: పంచాయతీ చెరువు మరియు పుంత, దక్షిణం: ప్లాట్ నెం.6, పశ్చిమం: 33'00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 40'00 వెడల్పు రోడ్డు షెడ్యూల్-బి: పై సరిహద్దులలో ఒక అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 51.68 చ.యార్డులు లు మరియు ఫ్లాట్ బేరింగ్ నెం.406, "మాన్విత మెడోస్" అపార్ట్‌మెంట్‌లో 3వ అంతస్తులో 1520 చ.అడుగులు (సాధారణ ప్రాంతంతో సహా) మరియు సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఆకాశం పశ్చిమం: ఆకాశం, ఉత్తరం : ఆకాశం

పైన పేర్కొన్న అప్పులు సదరు నోటీసు తేది నుండి 60రోజులలోగా చెల్లించమని సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్నారు. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలంచెందినారు, రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా పై పేర్కొన్న తేదీలపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ పైన వివరించిన ఆస్తులను దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకాన్నీ ఇక్కడ హెచ్చరించడమేమనగా ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఏదైనా లావాదేవీలు జరుపదలిచిన వారు పై నోటీసు పేర్కొన్న మొత్తం మరియు భవిష్యత్ వడ్డీ, దానిపిమ్మట ఇతర ఖర్చులు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను. రుణగ్రహీతలకు గమనించవలసింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీరు ఉన్నంత సమయంలో SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క అంశాలు కోరడమైనది.

తేదీ:18.01.2022, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

HDFC WITH YOU, RIGHT THROUGH
హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.
శాఖ: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, 59ఎ-1-5/1, మేరీ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ - 520008.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

ఏదైతే దిగువ సంతకందారుడు హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్) అధీకృత అధికారి సెక్యూరిటీజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద, డిమాండ్ నోటీసు జారీ చేస్తూ సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తూ, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సంబంధిత నోటీసు/ల తేది నుండి 60రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగింది. దిగువ సంతకందారుడు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి, మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలో కాపీలను పొందవచ్చు.

పైదానిని అనుసరించి, ఇందుమూలంగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది, సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు /లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్ (సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి @ 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంను మరియు ఇతర డాక్యుమెంట్లు/రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైన సంబంధిత రుణగ్రహీత(ల)చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత రుణగ్రహీత(లు) హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ అస్సెట్/లు విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధులు శ్రద్ధ వహించగలరని కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(లు) పేరు	మొత్తం మిగిలిన బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ ఎస్సెట్(లు)/స్థిరాస్తి(లు) వివరణ
(ఎ)	(బి)	(సి)	(డి)	(ఇ)
1	శ్రీమతి ఉదయ సంధ్య పసుపులేటి (రుణగ్రహీత) శ్రీ విజయ్ కుమార్ పసుపులేటి (సహ రుణగ్రహీత) లోన్ ఎ/సి నెం 600143274	30-నవంబర్-21 నాటికి రూ 15,55,003/-	27-డిసెంబర్-2021	రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ నెం-యస్ఎఫ్-4 యొక్క మొత్తం భాగం మరియు పార్సిల్ సెకనులో 1100చ.అడుగులు లేదా 102.193 చ.మీటర్లు బిల్ట్-అప్ వైశాల్యం కలిగిన "షిర్డీ నిలయం" అంతస్తు చదరపు మీటర్లు (సాధారణ ప్రాంతాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా) పాటు 40చ.యార్డులు లేదా 33.44 చ.మీటర్ల భూమిలో విభజించబడని వాటా మొత్తం 484 చ.యార్డులు లేదా 404.67 చ.మీ.లలో ప్లాట్ నెం.13 మరియు 14, సర్వే నెం.134/1, 134/2 మరియు 125/1బిలో, (ఎల్ పి నెం 63/75 డిటిసిపి హైదరాబాద్ ద్వారా ఆమోదించబడింది) రామవరపాడు వద్ద ఉంది గ్రామం మరియు గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: విజయవాడ తూర్పు, యస్ఆర్ఓ : గుణదల మరియు సరిహద్దులు: మొత్తం భూభాగానికి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.15, దక్షిణం: ఆస్తి ఎ.శ్రీనివాసరావు, పశ్చిమం: ప్లాట్ నెం.12, ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం ఎస్ఎఫ్ -4, 2వ అంతస్తు, షిర్డీ నిలయం కి సరిహద్దులు : తూర్పు: ఆకాశం, దక్షిణం: ఫ్లాట్ నెం.యస్ఎఫ్ .3, పశ్చిమం: సాధారణం కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: ఆకాశం.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, చార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు రుణగ్రహీతలు తిరిగిచెల్లించలేక విఫలం చెందినట్లయితే, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు)/స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) ఖర్చులు మరియు పర్యవసనాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల)/స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేధించడమైనది. ఎవరైన వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లయితే అదే అలాచేయుటకు ప్రేరేపించినట్లియితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

తేది: 18.01.2022
ప్రదేశం: విజయవాడ
హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: రామన్ హౌస్, హెచ్ టి పరేఖ్ మార్గ్, 169, బ్యాక్‌బే రీక్లమేషన్, చర్చ్‌గేట్, ముంబాయి-400020.

మాట్లాడుతున్న డాక్టర్ కొల్లా రాజమోహన్

'ఉక్కు' పరిరక్షణకు ఆందోళనలు ఉధృతం

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - గుంటూరు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు విడతల వారీగా ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేయాలని పలువురు వక్తలు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఈ నెల 26న జిల్లాస్థాయిలో సదస్సు నిర్వహించాలని, ఫిబ్రవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయల విలువైన విశాఖ ఉక్కును కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే ప్రైవేటుపరం చేస్తున్నా రని విమర్శించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు రాబోయే కాలంలో జరిగే ఉద్యమాల్లో గుంటూరు ముఖ్యభూమిక పోషించాలన్నారు. సిపిఎం తూర్పు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తే సహించ బోమన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఎ.అంజనేయులు, బిఎస్‌పి నాయకులు వాసు, ఎఐటియుసి నగర కార్యదర్శి అరుణ్, సిపిఐఎంఎల్ రెడ్‌స్టార్ నాయకులు చెన్నకేశవులు, యంసిపిఐయు నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న విద్యార్థుల హాజరు : మంత్రి సురేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సంక్రాంతి సెలవుల తర్వాత పాఠశాలల్లో విద్యార్థుల హాజరు గణనీయంగా పెరుగుతోందని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొలిరోజు 61 శాతం హాజరు నమోదవ్వగా, రెండో రోజు 74 శాతంగా ఉందన్నారు. కొన్ని జిల్లాల్లో 80 శాతంపైనే విద్యార్థులు పాఠశాలలకు వచ్చినట్లు తెలిపారు. కడప జిల్లాలో అత్యధికంగా 82 శాతం మంది హాజరైనట్లు పేర్కొన్నారు. గుంటూరులో 81 శాతం, అనంతపురంలో 80, కర్నూలు జిల్లాలో 78, చిత్తూరులో 77 శాతం హాజరు నమోదైందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇచ్చేలా పాఠశాలల్లో కోవిడ్ నిబంధనలు పాటిస్తున్నామన్నారు. తరగతి గదులను పూర్తిగా శానిటైజ్ చేయిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని జాగ్రత్తలతో తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని మంత్రి భరోసా ఇచ్చారు.

'సింగరేణి'పై కొనసాగుతున్న వివాదం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సింగరేణి బొగ్గు సంస్థకు సంబంధించిన ఆస్తులపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నెలకొన్న వివాదానికి ఇప్పట్లో తెర పడేలా లేదు. సింగరేణి ఆస్తులపై తమకూ హక్కు ఉందని ఆంధ్రప్రదేశ్ వాదిస్తుండగా, భౌగోళిక ప్రాతిపదికన తమకే సింగరేణిపై పూర్తి హక్కులుంటాయని తెలంగాణ చెబుతోంది. అయితే సింగరేణి కార్యకలాపాలు పూర్తిగా తెలంగాణలోనే ఉన్నందున ఈ సంస్థ ఇరు రాష్ట్రాలకు చెందిన ఉమ్మడి సంస్థ కాబోదని కేంద్ర అటార్నీ జనరల్ ఇదివరకే ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనతో ఏకీభవిస్తున్నట్లు కేంద్రం పేర్కొంటూనే, మళ్లీ ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను కోరింది. దీంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది. ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగుతున్నాయి. 12వ షెడ్యూల్‌లోని సింగరేణి సంస్థకు కావాల్సిన బొగ్గులో 51 శాతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనిదని, మిగిలిన 49 శాతం కేంద్ర ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. అయితే ఈ సంస్థ 9వ షెడ్యూల్‌లోకి వస్తుందా లేదా 12వ షెడ్యూలులోకి వస్తుందా అన్నది తేల్చాలని 2018లోనే నిపుణుల కమిటీ కేంద్రాన్ని కోరింది. ఆ కమిటీ గడువు కూడా 2019తోనే ముగిసిపోయింది. ఆ తరువాత కేంద్రం న్యాయసలహా తీసుకుంది. మరోవైపు ఈ సంస్థ కార్యకలాపాలు పూర్తిగా తెలంగాణలోనే జరుగుతున్నందున.. ఇరు రాష్ట్రాల సంస్థగా పరిగణించలేమని అటార్నీ జనరల్ పేర్కొంటోంది. అటార్నీ జనరల్ సిఫార్సులు సరైనవి కాదని ఏపి వాదిస్తోంది. ఉమ్మడి రాష్ట్ర సంపదగా రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన ఆస్తిగానే 'సింగరేణి'ని చూడాలని నొక్కి చెబుతోంది. ఈ వాదనను తెలంగాణ తోసిపుచ్చుతోంది. చట్టం మేరకు 51 శాతం వాటా తెలంగాణకే దక్కుతుందని చెబుతోంది. కేంద్రం మాత్రం అటార్నీ జనరల్ వాదనతో ఏకీభవిస్తూనే.. మరోమారు రెండు రాష్ట్రాల అభిప్రాయాలు కోరినట్లు తెలిసింది.

భారత జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ
(రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
ప్లాట్ నెం. 74, వనమాలి బిల్డింగ్, N.A.C. కళ్యాణ మండపం ప్రక్కన, కనూరుపల్లి ఎక్స్‌టెన్షన్ కాలనీ, గురునానక్ నగర్ కాలనీ, విజయవాడ-520 008 ఫోన్ నెం. 0866-2543496, ఇ-మెయిల్: vij@nhai.org
BHARATMALA

బహిరంగ ప్రకటన

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారిచే భారత రాజపత్ర విశేష పత్రం ఇమ్మా నెం. 1482, భాగం-II సెక్షన్-3, సబ్ సెక్షన్ (ii), తేదీ: 30-04-2019లో ప్రచురించబడిన గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O.No. 1667 (E)కు అనుగుణముగా 20.01.2022 నుండి వర్తింపుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని NH-9 (న్యూ NH-65) ఆరు లేన్ల బిండ్ సర్వీస్ ఫ్లైఓవర్ పూర్తయిన తర్వాత విజయవాడ నుండి మచిలీపట్నం సెక్షన్‌తో నాలుగు లేన్ల ఉపయోగం కొరకు కి.మీ 0.000 నుండి కి.మీ.64.611 వరకు నికర రోడ్డు 64.061 కి.మీ. దావులూరు టోల్ ప్లాజా వద్ద (కృష్ణా జిల్లా, దావులూరు గ్రామం దగ్గర కి.మీ. 18+000) వినియోగదారు రుసుము ఈ క్రింది విధముగా మార్పు చేయబడుచున్నవని ప్రజానీకానికి తెలియజేయడమైనది.

వాహన శ్రేణి	ఒక్కసారి ప్రయాణానికి రుసుం (రూ)	ఒకే రోజులో తిరుగు ప్రయాణానికి రుసుం (రూ)	నెలలో 50 సార్లు ఒక వైపు ప్రయాణానికి నెలవారి పాస్ రుసుం (రూ)	టోల్ ప్లాజా జిల్లాలో నమోదైన వాణిజ్య వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రుసుం (రూ)
కారు, జీప్, వ్యాన్ లేదా తేలికైన మోటార్ వాహనం	110	160	3610	55
తేలికైన వ్యాపార వాహనం, తేలికైన సరుకుల వాహనం లేదా చిన్న బస్సు	175	260	5830	85
బస్సు లేదా ట్రక్కు (రెండు ఎక్సిల్లు)	365	550	12215	185
మూడు ఎక్సిల్లు వ్యాపార వాహనాలు	400	600	13325	200
భారీ నిర్మాణ మెషినరీ / (HCM) లేదా ఎర్త్ మూవింగ్ సామాగ్రి (EME) లేదా బహుళ ఎక్సిల్ వాహనం (MAV) (నాలుగు నుండి ఆరు ఎక్సిల్లు)	575	860	19155	285
భారీ సైజులలోని వాహనాలు (ఏడు లేదా అంతా ఎక్కువ ఎక్సిల్లు)	700	1050	23320	350

2021-22 సంవత్సరానికి స్థానిక వాణిజ్యేతర వాహనములకు నెలసరి పాస్ రేటు రూ.285/- వంతున వర్తించును.

అర్బ్ టోల్ ప్లాజా కొరకు నిర్దేశించిన నికర రోడ్ పొడవుకు దిగువ టోల్ ప్లాజా వద్ద బకాయి ఉన్న చెల్లించదగిన రుసుం దిగువ విధంగా విధించబడి, వసూలు చేయబడును.

టోల్ ప్లాజా ప్రదేశం (చైనేజ్)	దిగువ పొడవుకు చెల్లించాల్సిన రుసుం (కి.మీ.లు)
కి.మీ. 18.000 (కృష్ణా జిల్లాలోని దావులూరు గ్రామానికి సమీపంలో)	64.061 1.47 కి.మీ పొడవు గల బిండ్ సర్వీస్ ఫ్లైఓవర్‌కు టోల్ @ 100% బేస్ రేటులో చెల్లించాలి.

జాతీయ రహదారి విభాగంలో బహుళ ప్రయాణాల కొరకు ఈ క్రింది రేట్లలో పాసులు జారీ చేయబడతాయి.

చెల్లించాల్సిన మొత్తం	అనుమతించబడిన ఒకవైపు ప్రయాణాల గరిష్ఠసంఖ్య	చెల్లుబాటు కాలం
ఒక మార్గం ప్రయాణానికి ఫీజు ఒకటిన్నర రెట్లు	రెండు	చెల్లింపు సమయం నుండి ఇరవై నాలుగు గంటలు
యాభై లేదా అంతకంటే ఎక్కువ ఒక వైపు ప్రయాణాలకు చెల్లించాల్సిన రుసుములో 2/3 వంతు	యాభై లేదా అంతకంటే ఎక్కువ	చెల్లింపు తేదీ నుండి ఒక నెల

యాంత్రిక వాహనం, దాని వర్గానికి పేర్కొన్న అనుమతించదగిన లోడ్ కంటే ఎక్కువ లోడ్ చేయబడిన ఎడల, జాతీయ రహదారిపై ఓవర్‌లోడ్ చేసిన వాహనం ప్రవేశించడానికి ఫీజు వసూలు చేసే ఏజెన్సీకి రుసుము చెల్లించాల్సిన బాధ్యత ఉంటుంది, ఇది నియమం 10 యొక్క ఉప-నియమం 1A లో పేర్కొన్న రుసుముతో సమానం చెప్పిన నియమాలు మరియు అటువంటి యాంత్రిక వాహనం నుండి అదనపు లోడ్ తొలగించబడకపోతే పైనే విభాగాన్ని ఉపయోగించుకునే అర్హత ఉండదు.

డి.వి.నారాయణ GM (T) ప్రాజెక్ట్ డైరెక్టర్ NHAI, PIU విజయవాడ